మెదక్ । సంగారెడ్డి । సిద్దిపేట
వార్త



## సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళ్లు : మాజీ ఎమ్మెల్యే

**నారాయణఖేడ్ జూలై 21 ప్రభాతవార్త :** సమస్యల వలయంలో సంక్షేమ హాస్టళుల కొనసాగుతున్నాయని మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. నాగల్‌గిద్ద మండలం మొర్గి గ్రామంలోని మాడల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సందర్భంగా నారాయణఖేడ్‌లోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి ఆయన వెళ్లి విద్యార్థులను పరామర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి నారాయణఖేడ్ నియోజకవర్గంలో పలుచోట్ల విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ మరియు వైరల్ ఫీవర్ వచ్చిన పట్టించుకునే పాపాన పోలేరు అని విమర్శించారు.అలాగే ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న విద్యార్థులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యొక్క వైద్యులకు ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆసుపత్రి సూపర్ రిండెంట్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ బుజ్జి,మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, పట్టణ పార్టీ అధ్యక్షులు నాగేష్ సెట్, కురుమ సంఘం తాలూకా అధ్యక్షులు ప్రభాకర్ కురుమ,ఉపాధ్యక్షులు మాల్గొండ,మాజీ ఎంపీటీసీ ముజామిల్,శ్రీధర్ పటేల్, లక్ష్మణ్ నాయక్, చింటూ నరేష్, సంతోష్ కురుమ, రాములు, ఆసుపత్రి వైద్యులు, ఉపాధ్యాయలు తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలి : ఎమ్మెల్యే

**నారాయణఖేడ్, జూలై 21 ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యమైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నాగల్‌గిద్ద మండలం మొర్గి గ్రామంలోని మాడల్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయిన సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు హుటాహుటిన ఆసుపత్రికి బయలుదేరి విద్యార్థులను పరామర్శించి ఫుడ్ పాయిజన్ కు గల కారణాలను విద్యార్థులకు అడిగి తెలుసుకున్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో మరియు పాఠశాల యొక్క ఉపాధ్యాయులతో మాట్లాడుతూ ఫుడ్ పాయిజన్ కు గల కారణాలు ఏంటని వారిని అడిగి తెలుసుకున్నారు.అలాగే ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్న విద్యార్థులకు ధైర్యం చెప్పి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి యొక్క వైద్యులకు ఎమ్మెల్యే గారు సూచించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆసుపత్రి సూపర్ రిండెంట్,నాగలిగిద్ద మండల ఎంఈఓ మన్మథ కిషోర్,పండరి రెడ్డి ముంతాజ్ సెట్ మాజీ ఎంపీటీసీలు,గుండె రావు పాటిల్,శంకర్ ముదిరాజ్, ఆసుపత్రి వైద్యులు మరియు పాఠశాల ఉపాధ్యాయ ఉన్నారు.

## నేడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి రాక

### నూతన రేషన్ కార్డు మంజూరు పత్రాల పంపిణీ

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**
రాష్ట్ర కార్మిక శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి గడ్డం వివేక్‌వెంకటస్వామి చేతుల మీదుగా ఈనెల 22న సిద్ధిపేట జిల్లా కలెక్టరేట్‌లో మధ్యాహ్నం 1గంటకు నూతనంగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు పత్రాలు పంపిణీ చేయనున్నారు. అలాగే 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు.

### స్వామివారిని దర్శించుకున్న జిల్లా అదనపు కలెక్టర్




జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ దంపతులకు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జూలై 21, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామిని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ కుటుంబీకులు సోమవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా స్వామివారికి కుటుంబీకులతో కలిసి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అధికారులు, అర్చకులు స్వామివారి వేద ఆశీర్వచనం, ప్రసాదం, శేషవస్త్రంలో అందించారు. అలాగే ఆలయ ఎఈవో బుద్ది శ్రీనివాస్ స్వామివారి చిత్రపటాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, ఆలయ పర్యవేక్షకులు శ్రీరాములు,ఎంపిడివో శ్రీనివాస్ వర్మ, పంచాయతీ కార్యదర్శి హరిప్రసాద్ తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారిపై నాలుగు అండర్‌పాస్ వంతెనలు!

### -ఫలించిన మంత్రి దామోదర్ ప్రయత్నాలు
### -23న నేషనల్ హైవే అథారిటి అధికారుల సర్వే

**చౌటకూరు, జూలై 21, ప్రభాతవార్త:**
161వ జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివిరణకు అండర్‌పాస్ వెంతెన నిర్మాణానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజ నర్సింహ చేసిన ప్రయత్నాలు ఫలించాయి. అకోలా-నాందేడ్ జాతీయ నిర్మాణంలో అవసరమైనచోట అండర్‌పాస్ వంతెనలు నిర్మించకపోవడంతో తరుచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రమాదాలను పసిగట్టిన మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రమాదాల నివారణకు అవసరమైన చోట అండర్ పాస్ వంతెనలు నిర్మించాలని కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రికి వినతిచేసి ఉన్నారు. మంత్రి దామోదర్ రాజ నర్సింహ సూచనలు పరిగణలోకి తీసుకున్న నేషనల్ హైవే అధికారులు అవసరమైన చోట 4 వంతెనల నిర్మాణానికి (శివంపేట, సుల్తాన్‌పూర్, సంగుపేట చౌరస్తాల వద్ద, తార్దాన్‌పల్లి (సింగూరు చౌరస్తా))ల వద్ద నిర్మించేందుకు సర్వే చేసేందుకు ఈనెల 23న సర్వే చేయనున్నారు. అండర్‌పాస్ వంతెన నిర్మాణంతో పాటు సమీపంలో వాహనాలకు అనుకూలంగా ఉండేలా సర్వీస్ రోడ్డును సైతం నిర్మించనున్నట్లు తెలుస్తోంది. అవసరమైన చోట వంతెనలు, సర్వీస్ రోడ్లు నిర్మిస్తే ప్రమాదాలకు ఆస్కారం తక్కువగా ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.



జాతీయ రహదారిపై అండర్ పాస్ వంతెనను నిర్మించే స్థలం దృశ్యం

# కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది.. రాష్ట్రం దివాలా తీసింది...

### -కెసిఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతుబంధు పంపిణీ.. రేవంత్‌రెడ్డి ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు పంపిణీ
### స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.. మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**గజ్వేల్, జూలై 21 (ప్రభాతవార్త):**
మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు అధికారంలో ఉన్నప్పుడు రైతులకు వరి నాట్లకు నాట్లకు మధ్య వారి ఖాతాల్లో రైతుబంధు డబ్బులు జమ చేశారని, ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఓట్లకు ఓట్లకు మధ్య రైతుబంధు డబ్బులు జమ చేస్తున్నారని మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావు విమర్శించారు. సోమవారం ప్రజ్ఞాపూర్‌లోని ఎస్‌ఎల్‌ఎన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బిఆర్‌ఎస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తున్నాయని, రాష్ట్రంలో 31 జెడ్‌పి చైర్మన్లకుగానూ 16 నుండి 18 వరకు బిఆర్‌ఎస్ అభ్యర్థులు గెలవడం ఖాయమని అన్నారు. సిద్ధిపేట జిల్లాలోని 26 మండలాల్లో 23 మండలాలు గెలుపు కోసం పనిచేయాలన్నారు. ఆత్మవిశ్వాసంతో ముందుకు పోవాలని, అతి విశ్వాసం ఉండవద్దన్నారు. సిద్దిపేట, మెదక్ జెడ్‌పి చైర్మన్లను బిఆర్‌ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందన్నారు. గజ్వేల్, తూప్రాన్ మున్సిపాలిటీలో ఉన్న బిఆర్‌ఎస్ నాయకులు సైతం గజ్వేల్, తూప్రాన్ రూరల్ మండలాల్లో పర్యటించి కాంగ్రెస్ చేస్తున్న అవినీతి, ప్రవేశపెట్టని పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. గతంలో కెసిఆర్ ఉన్నప్పుడు ఇంటింటికి నల్లా నీరు ఎట్లా వచ్చింది, చెత్త బండ్లు ఎలా వచ్చాయి, ప్రస్తుతం రేవంత్‌రెడ్డి పాలనలో ఎలా వస్తున్నాయనేది ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. గతంలో ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్లు, నర్సరీలు, వైకుంఠ ధామాలు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు గతంలో కెసిఆర్ చేసినవే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్నా ఏమి చేసిందని ప్రశ్నించారు. అవ్వ తాతలకు, వితంతు పెన్షన్, అంగవైకల్య పెన్షన్లు రూ. 4 వేలకు పెంచుతానన్న రేవంత్‌రెడ్డి ఇంత వరకు ఒక్క కొత్త పెన్షన్ కూడా మంజూరు చేయలేదన్నారు. 20 నెలల పాలనలో రెండు నెలల పెన్షన్ ఎగ్గొట్టారన్నారు. గత పది సంవత్సరాల కాలంలో రైతులకు ఏనాడు ఎరువుల కొరత లేదని, నేడు రైతులకు ఎరువులు కావాల్సివస్తే చెప్పులు లైన్‌లో పెట్టే పరిస్థితి వచ్చిందన్నారు. కరోనాలో సైతం రైతుబంధు 72వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో జమచేసి అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన గొప్ప నేత కెసిఆర్ కాదా అన్నారు. కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలని, కాంగ్రెస్ చేసింది ఏమీ లేదని, 20 నెలల పాలనలో ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తూ కాలయాపన చేశారన్నారు. ఇచ్చిన హామీలన్నీ అట్టర్‌ఫ్లాప్ అయ్యాయని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతోనే సీన్‌రివర్స్ అయ్యిందన్నారు. భూములు అమ్ముకుందామన్నా కొనేటోళ్లు లేరని, ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసిన నాటి నుండి నేటివరకు రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిందన్నారు. గజ్వేల్‌కు పూర్వ వైభవం రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని, స్థానిక సంస్థల ఎన్నికల అనంతరం అత్యధిక మెజార్టీ స్థానాల్లో గెలిచిన అభ్యర్థులను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ వద్దకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్‌జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్‌రావు

# ఘనంగా సుబ్రతో కప్ ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

**వర్గల్, జూలై 21 (ప్రభాతవార్త):**
వర్గల్‌లోని జవహర్ నవోదయ విద్యాలయలో సోమవారం మూడవ నవోదయ విద్యాలయ సమితి జాతీయస్థాయి సుబ్రతో కప్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా వచ్చేసిన ఇంటర్నేషనల్ ఫుట్ బాల్ ప్లేయర్ ఫల్గున పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశంలో ఫుట్బాల్ పట్ల కూడా ఆదరణ పెరగాలని ఆకాంక్షించారు. ఈ పోటీలో పాల్గొనే విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి ఎదుగుతారన్న విశ్వాసం ఉందన్నారు. ఇటువంటి కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు ఎంతో సంతోషంగా ఉందని, తనకు తన ఫుట్బాల్ ఆడినరోజులు గుర్తుకు వచ్చాయని తెలిపారు. విశిష్ట అతిథిగా పాల్గొన్న నవోదయ విద్యాలయ సమితి ఉపసంచాలకులు అభిజిత్ బేరా మాట్లాడుతూ వర్గల్ నవోదయ విద్యాలయలో ఈ టోర్నమెంట్ నిర్వహించే అవకాశం వచ్చినందుకు శుభాకాంక్షలు తెలియజేశారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులందరూ స్పోర్ట్స్‌మెన్ స్పిరిట్‌తో పాల్గొనాలని కోరారు. ఫుట్ బాల్ క్రీడపట్ల అందరూ ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ టోర్నమెంట్‌లో లక్నో, పూణే, హైద్రాబాద్, జైపూర్, చండీగఢ్, షిల్లాంగ్, పాట్నా, భోపాల్ రీజియన్ల టీంలు ప్రాతినిథ్యం వహిస్తున్నాయని తెలిపారు.నవోదయ విద్యాలయ ప్రధానాచార్యులు దాసి రాజేందర్ మాట్లాడుతూ టోర్నమెంట్ నిర్వహించే చక్కటి అవకాశం ఇచ్చిన నవోదయ విద్యాలయ సమితి ఉపసంచాలకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ టోర్నమెంట్ మూడు రోజుల పాటు కొనసాగుతుండగా, చివరిరోజు బుధవారం సాయంత్రం ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. ముగింపు కార్యక్రమానికి డివై ఎస్ఓ వెంకటనర్సయ్య ముఖ్య అతిథిగా, డాక్టర్ మమత విశిష్ట అతిథిగా పాల్గొంటారని తెలిపారు.కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఫుట్ బాల్ అధ్యక్షుడు రాంగారి గణేష్, జాయింట్ సెక్రటరీలు చక్రపాణి, గోవర్ధన్, ఎల్లయ్య పాల్గొన్నారు.



ఫుట్‌బాల్ ఆడుతున్న క్రీడాకారులు

## అమ్మవారికి బోనం ఎత్తిన ఎమ్మెల్యే సునీతారెడ్డి

**నర్సాపూర్ జూలై 21, ప్రభాతవార్త:** ఆషాడమాసాన్ని పురస్కరించుకొని నర్సాపూర్‌లో సోమవారం అమ్మవార్లకు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. బోనాల కర్యాక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి పాల్గొని పట్టణంలో గల శ్రీ నల్లపోచమ్మ శ్రీశీతల మాత శ్రీభూలక్ష్మమ్మ శ్రీదుర్గామాత అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ బోనాల పండగలో ఎమ్మెల్యే సునీతారెడ్డి స్వయంగా బోనం ఎత్తుకొని అమ్మవారికి సమర్పించడం విశేషం. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిపించి రైతులకు బాగా పంటల పండి లాబాలు చేకూర్చాలని, అదేవిదంగా ప్రజలు సుఖ సంపదలతో, ఆయురారోగ్యాలతో చల్లంగా చూడాలని ఆమె అమ్మవార్లను వేడుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్‌గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, సీనియర్ నాయకులు సత్యం గౌడ్, నాయకులు కార్యక్తలు తదితరులుపాల్గొన్నారు.



బోనం ఎత్తుకున్న ఎత్తుకున్న ఎమ్మెల్యే సనీతారెడ్డి తదితరులు

## ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య

**చిన్నకోడూరు, జూలై 21, ప్రభాతవార్త:** విద్యార్థిని ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిన్నకోడూరులో సోమవారం జరిగింది. స్థానికులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఎల్లమ్మజాలు గ్రామానికి చెందిన రాజు, లక్ష్మీ ఉపాధి కోసం వ్యవసాయం చేస్తూ చిన్నకోడూరులో జీవనంనసాగిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలో రెండో కూతురు అఖిల(18) డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు వ్యవసాయ బావి వద్దకు వెళ్లగా అఖిల ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.తండ్రి రాజు వ్యవసాయ బావి నుంచి ట్రాక్టర్ డీజిల్ కోసం ఇంటికి వచ్చి చూసేసరికి బెడ్ రూంలో ఫ్యాన్‌కు ఉరివేసికొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.ఈ మేరకు చిన్నకోడూరు ఎస్ఐ మహమ్మద్ సైఫ్ అలీ సంఘటన స్థలానికి చేరుకొని బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

**జహీరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** రోడ్డుపై పడి ఉన్న వ్యక్తిని ఆసుపత్రిగా తరలించాగా చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి జహీరాబాద్‌లో జరిగింది.పట్టణ ఎస్ఐ కె.వినయ్‌కుమార్ కథనం ప్రకారం... పట్టణంలోని రాంనగర్‌కు చెందిన మహమ్మద్ ఇస్మాయిల్(40) ఆదివారం సాయంత్రం 4 గంటల ప్రాంతంలో మహేశ్వరి సినిమా థియేటర్ వద్ద పడి ఉండగా గమనించిన ఇస్మాయిల్ స్నేహితులు ఇక్బాల్, సమిలు పట్టణంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆసపత్రిలో చికిత్సపొందుతూ రాత్రి 10 గంటల ప్రాంతంలో మృతి చెదినట్లు డ్యూటీ డాక్టర్ పేర్కొన్నారు. మృతుడి సోదరుడు మొహమ్మద్ అఖిల్ ఫిర్యాదు మేరకు సోమవారం కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ వివరించారు.

## గంగ్వార్‌లో యుకువడి అదృశ్యం

**న్యాల్‌కల్, జూలై 21, ప్రభాతవార్త:** పొలానికి వెళ్లిన యువకుడు అదృశ్యమైన సంఘటన హద్నూర్ పోలీసు ఠాణా పరిధిలోని గంగ్వార్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ చల్లా రాజశేఖర్ కథనం ప్రకారం... ఈ నెల 20వ తేదీ రాత్రి 10 గంటల ప్రాంతంలో కుటుంబ సభ్యులతో కలిసి సోదరుడు గొల్ల సాయిప్రసాద్‌యాదవ్ భోజనం చేసి పొలానికి వెళ్లి వస్తానని చెప్పి వెళ్లాడన్నారు. రాత్రికి సాయి ప్రసాద్ యాదవ్ ఎంతకూ ఇంటికి చేరుకోకపోవడంతో 21న ఉదయం ఫోన్‌కు కాల్ చేస్తే స్విచ్ ఆఫ్ అని వస్తుండటంతో అనుమానం వచ్చి వ్యవసాయ పొలానికి వెళ్లి చూడగా సాయిప్రసాద్‌యాదవ్ జాడ కనిపించకపోవడంతో సోదరుడు గొల్ల మహేందర్‌యాదవ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చల్లా రాజశేఖర్ వివరించారు.

## హుగ్గెల్లి గ్రామంలో వివాహిత...

**జహీరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** వివాహిత అదృశ్యమైన సంఘటన హుగ్గెల్లి గ్రామంలో జరిగిందని రూరల్ ఠాణా ఎస్ఐ ఎం.కాశీనాథ్ తెలిపారు. ఎస్ఐ కాశీనాథ్ కథనం ప్రకారం... మండలంలోని హుగ్గెల్లి గ్రామానికి చెందిన వివాహిత మహిళ కుమ్మరి పూజ(22) ఈ నెల 18న రాత్రి 9 గంటల ప్రాంతంతో భోజనం చేసి ఇంట్లో నిద్రకు ఉపక్రమించిందన్నారు. 19న ఉదయం కుమ్మరి పూజ కనిపంచకుండాపోయిందన్నారు. బంధువులు, సన్నిహితుల వద్ద వేతికినా ఆచూకి తెలియకపోవడంతో అదృశ్యమైన కుమ్మరి పూజ భర్త కుమ్మరి శ్రీనివాస్ సోమవారం చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. అదృశ్యమైన వివాహిత యువతి కనిపిస్తే జహీరాబాద్ రూరల్ పోలీసుఠాణాకు 8712661847, ఎస్ఐ 8712656764, సిఐపి 8712656731లకు సమాచారం అందించాలని ఎస్ఐ కాశీనాథ్ వివరించారు.

## 400 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం

**జహీరాబాద్, జూలై 21, ప్రభాతవార్త:** ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని సోమవారం కోహీర్ పోలీసు ఠాణా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సతీష్ కథనం ప్రకారం ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. న్యాల్‌కల్ మండలం దప్పూర్ గ్రామానికి చెందిన మంగలి రవీందర్ ద్విచక్ర వాహనంపై (ఎపి23ఎఎం6521)పై 4వందల గ్రాముల ఎండు గంజాయిని తరలిస్తూ ఉండగా దిగ్వాల్ గ్రామ శివారులోని నయరా పెట్రోల్ బంక్ వద్ద వాహనాన్ని తనిఖీ చేయగా ఎండు గంజాయి దొరికిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు.



పోలీసుల అదుపులో ఎండుగంజాయిని తరలిస్తున్న వ్యక్తి

# పాత కక్షలతోనే అనిల్ హత్య

* దొంగతనంగా చిత్రీకరించే ప్రయత్నం
* ఏ 1గా రవీందర్ రెడ్డి
* ఎస్‌పి శ్రీనివాసరావు

**సంగారెడ్డి బ్యూరో, జూలై 21, ప్రభాతవార్త :**
పాతకక్షలతో పథకం ప్రకారమే మారెల్లి అనిల్‌ని హత్య చేసినట్లు పూర్తిఆధారాలతో నిందుతులను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్‌రావు తెలిపారు. సోమవారం ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు అనీల్ హత్య కేసు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైతర గ్రామానికి చెందిన సోమన్నగారి రవీందర్ రెడ్డి, రంగంపేటకు చెందిన పడేపు నాగరాజు,అదే గ్రామానికి చెందిన పడెపు నాగభూషణంలకు మృతుడు అనిల్‌తో వ్యక్తిగత శత్రుత్వం ఉందన్నారు. ఏ1 రవీందర్‌రెడ్డి స్థలం లీజుకు తీసుకుని అనిల్ పెట్రోల్ బంక్ పెట్టాడు. అంతే కాకుండా ఆయనను వ్యవసాయ భూమిని సాగు చేయకుండా అడ్డుకోవడంతో అనిల్‌పై కోపం పెంచుకున్నాడు. ఏ2 నాగరాజు అనిల్ ముందు స్నేహంగానే ఉన్నారని నాగరాజు కొంత కాలం వార్డు సభ్యునిగా పని చేశాడు. వచ్చే ఎన్నికల్లో సర్పంచ్‌గా పోటీ చేస్తానని చెప్పడం అనిల్ అవమానించాడని నాగరాజు తల్లికి మంజూరైన డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రద్దు చేయించాడు అనిల్ పై నాగరాజు కక్ష పెంచుకున్నాడు. ఇక ఏ3 నాగభూషణం నుంచి మృతుడు అనిల్ 6 లక్షల రూపాయలు అప్పుగా తీసుకుని ఇవ్వకపోగా ఆయన ఆరోగ్యానికి సంబంధించిన విషయాలు బహిర్గతం చేస్తాను అని బెదిరించడంతో నాగభూషణం కోపంతో రగిలిపోయాడు. దీంతో అనిల్ వల్ల విసిగిపోయిన ముగ్గురు నిందితులు హత్య చేయడమే పరిష్కారం అని నిర్ణయానికి వచ్చి పథకం రచించినట్లు తెలిపారు. ఏ 5 ఫరీద్ బీహార్‌లో తనకు పరిచయం ఉన్న సచిన్ అనే వ్యక్తి దగ్గరకు వెళ్లి తుపాకి కొనుగోలు చేసి తీసుకొచ్చాడు. తరువాత పథకం ప్రకారం ఏ 4 షాబోద్దీన్, ఏ 6 చిన్న అనిల్‌పై రెక్కీ నిర్వహించారు. ఈ నెల 14న అనిల్ హైదరాబాద్ గాంధీ భవన్ వెళ్లిన మార్గాన్ని గమనించి మధ్యలో నిందుతులు కాపుకాచి వెంబడించారు. అనిల్ తనతోటివారిని డ్రాప్ చేసి ఒంటరిగా వస్తుండడాన్ని గమనించి ముందుగా పోతంశెట్టిపల్లి దగ్గర అటాక్ చేయాలి అనుకున్న అక్కడ పోలీస్ వాహనం ఉండటంతో ఇంకా ముందుకు వెళ్లి వరిగుంతం సబ్ స్టేషన్ దగ్గరకు రాగానే నాగభూషణ్ మారుతి కార్‌ని అనిల్ కార్‌కు అడ్డుగా పెట్టాడు. వెనకాలే షిఫ్ట్ కారులో వచ్చిన ఏ 4 షాబోద్దీన్ తన దగ్గర ఉన్న తుపాకీతో అనిల్‌పై నాలుగు రౌండ్ల కాల్పులు జరిపాడు. అనిల్ తప్పించుకునే ప్రయత్నంలో ముందుకు వెళ్లి సబ్ స్టేషన్ గోడకు ఢీకొట్టినట్లు తెలిపారు.

### దొంగతనంగా చిత్రీకరించే ప్రయత్నం...

పథకం ప్రకారం అనిల్ హత్యకు పాల్పడిన నిందితులు దొరికితే డబ్బులు దొంగతనం చేసి హత్య చేసినట్లు చిత్రీకరించే ప్రయత్నం చేసి కేసును తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించినట్లు ఎస్పీ శ్రీనివాస్‌రావు తెలిపారు.

### ఐదుగురు అరెస్ట్.. ఇద్దరు పరారీ...

అనిల్ హత్యతో మొత్తం ఏడుగురు నిందితులకు సంబంధం ఉన్నట్టు పోలీసులు గుర్తించినట్టు జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు తెలిపారు. అందులో ఏ 1 సోమన్నగారి రవీందర్‌రెడ్డి, ఏ2 పడెపు నాగరాజు, ఏ3 నాగభూషణం, ఏ4 షాబోద్దీన్, ఏ5 ఎండి ఫరీద్‌లను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశామని విజయవాడకు చెందిన ఏ 6 చిన్న, టెక్మల్‌కు చెందిన ఏ7 తలారి అశోక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. వీరినుంచి ఒక షిఫ్ట్ డిసైర్ కారు, మారుతి 800 కార్ పార్ట్స్, టియాగో కార్, ఒక డీసీఎం, ఒక తుపాకీతోపాటు 4 ఖాళీ బులెట్ కేసెస్, 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పరారీలో ఉన్న ఇద్దరు నిందితులను త్వరలో అరెస్ట్ చేస్తామని తెలిపారు.

### ప్రత్యేక బృందాన్ని అభినందించిన ఎస్పీ...

ఈ నెల 14న జరిగైన అనిల్ హత్య కేసులో ఎలాంటి క్లూ దొరకలేదని అయినా ఎంతో శ్రమించి అన్ని కోణాల్లో దర్యాప్తు చేసి పూర్తి ఆధారాలతో నిందితులను అరెస్టు చేసిన ప్రత్యేక బృందాన్ని ఎస్పి శ్రీనివాస్‌రావు అభినందించారు. ఈ టీమ్‌లో ఇద్దరు డీఎస్పీలు ఐదుగురు సిఐలు ఏడుగురు ఎస్ఐలు ఉన్నట్టు తెలిపారు.




హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు



నిందుతుల నుంచి స్వాధీనం చేసుకున్న తుపాకీ , కార్ కీస్



సిబ్బందితో మాట్లాడుతున్న ఏసిపి సదానందం

## సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### ఏసిపి సదానందం

**చేర్యాల, జూలై 21, ప్రభాతవార్త :** పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారుడితో మర్యాదగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని హుస్నాబాద్ ఏసిపి సదానందం అన్నారు. సోమవారం వార్షిక తనిఖీల్లో భాగంగా చేర్యాల పోలీస్‌స్టేషన్‌ను ఆయన సందర్శించి మాట్లాడారు. రాబోవు స్థానిక ఎన్నికల సందర్భంగా ముందస్తు సమాచారాన్ని సేకరించాలన్నారు. అలాగే ప్రతి ఒక్కరు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని చెప్పారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా ఉంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రెండు మూడు రోజులకోసారి గ్రామాలను సిబ్బంది సందర్శించి గంజాయి ఇతర మత్తు పదార్థాలు, బెట్టింగ్ సైబర్ నేరాలపై ప్రజలకు, యువతి, యువకులకు అవగాహన కల్పించాలని సూచించారు. చేర్యాల సిఐ శ్రీను, ఎస్సై నవీన్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుళ్ళు, పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

### హుస్నాబాద్ నుంచి వేములవాడ, హైదరాబాద్‌లకు ప్రత్యేక బస్సు

**హుస్నాబాద్ టౌన్/కోహెడ, జూలై 21, ప్రభాతవార్త :**



బస్సుకు పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు

హుస్నాబాద్ నుంచి వేములవాడ, హైదరాబాద్‌లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఇటీవల ప్రారంభిం చిన ఆర్టీసీబస్సుకు సోమవారం కోహెడ మండలంలోని గుగి ల్ల గ్రామస్థులు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుస్నాబాద్ నుంచి వేములవాడకు వెళ్లే ఈ బస్సు పందిల్ల, కోహెడ, తంగళ్లపల్లి, బెజ్జంకి, మీదుగా వెళ్లి వేములవాడ నుంచి హైదరాబాద్‌కు నడుస్తున్నట్లు గ్రామస్థులు చెబుతున్నారు.

## రాజమౌళికి ఆహ్వాన పత్రిక అందజేత



ఎన్‌సి.రాజమౌళికి ఆహ్వాన పత్రిక అందజేస్తున్న అంజయ్యస్వామి

**గజ్వేల్ టౌన్, జూలై 21 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిని యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షుడు, వాసవి ఉపాసకులు డాక్టర్ వంగపల్లి అంజయ్యస్వామి సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అంజయ్యస్వామి మాట్లాడుతూ ఈనెల 29న కాచారం రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో నిర్వహించే శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం, నాగుల పంచమి వేడుకలు, ఆలయంలో నిర్వహించే ప్రత్యేక పూజల్లో పాల్గొనాలని కోరుతూ ఆహ్వాన పత్రిక అందజేసినట్లు తెలిపారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం



శివపార్వతుల కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

**గజ్వేల్ టౌన్, జూలై 21 (ప్రభాతవార్త):** పట్టణంలోని శ్రీసత్యసాయి బాబా ఆలయంలో సోమవారం శివపార్వతుల కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం 5 గంటలకు ప్రభాతసేవ, 8 గంటల నుండి 10 గంటల వరకు వేదపారాయణ, తరంగములు, త్యాగరాజ కీర్తనలు, సుందరకాండ పారాయణం, మహాలింగార్చన, సూర్య నమస్కారములు, అనుష్టానములు నిర్వహించారు. సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు ఉపన్యాసము, సంగీత కచేరి, హరికథ మంత్రపుష్పము, దర్బారుసేవ, చతుర్వేద స్వస్తి, మంగళహారతి తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థ సభ్యులు, భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## గజ్వేల్ సిఐ రవికుమార్‌కు సన్మానం

**గజ్వేల్ టౌన్, జూలై 21 (ప్రభాతవార్త):** గజ్వేల్ సిఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్‌ను సోమవారం సిద్దిపేట జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి మహ్మద్‌అజ్గర్, వెంకట్‌గౌడ్, నాగరాజు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్‌కు పుష్పగుచ్చం అంద జేసి శాలువాతో సన్మానించారు. అలాగే సిద్దిపేటజిల్లా బిసి సంఘం అధ్యక్షుడు కొమ్ము ఉమేష్‌యాదవ్, ఒగ్గు శేఖర్ సిఐ రవికుమార్‌ను సన్మానించారు.



సిఐ రవికుమార్‌ను సన్మానిస్తున్న అజ్గర్ తదితరులు

# విద్యారంగ సమస్యలపై పోరాటాలను విజయవంతం చేద్దాం

### యుఎస్‌పిసి ప్రతినిధులు పిలుపు



మాట్లాడుతున్న యుఎస్‌పిసి నాయకులు

**సిద్దిపేట రూరల్, జూలై 21, ప్రభాతవార్త :** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పిసి) ఆధ్వర్యంలో నిర్వహించే దశలవారీ పోరాటాలను విజయవంతం చేయాలని నాయకులు తిరుపతిరెడ్డి, తప్పెట్ల యాద గిరి, డి.కిష్టయ్య, సుంచు సురేందర్ పిలుపునిచ్చారు. సిద్దిపేట పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం సమ న్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 23,24వ తేదీలలో మండల తహసీల్దార్‌ల ద్వారా సిఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రాలు సమర్పించడం జరుగుతుందన్నారు. ఆగస్టు 1న జిల్లా కేంద్రాలలో ధర్నాలు నిర్వహించి ఆగస్టు 23న హైదరాబాద్‌లో రాష్ట్రస్థాయి మహా ధర్నా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీల షెడ్యూల్‌ను తక్షణమే విడుదలచేసి ఈనెలాఖరులోగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. నూతన జిల్లాలకు డిఈవో పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్‌కు డిప్యూటీ డిఈవో, నూతన మండలాలకు ఎంఈవో పోస్టు లను మంజూరు చేయాలన్నారు. ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్‌ను రూపొందించి ఖాళీ పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఉపాధ్యాయుల పెన్షనర్ల వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. జీవో 2,3,9,10లను రద్దు చేసి జీవో 11,12 ప్రకారం పదోన్నతులు కల్పించాలన్నారు. 317 జీవో బాధిత ఉపాధ్యాయులను స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకరావాలన్నారు. అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయా లని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కెజిబివి, మోడల్ స్కూల్ టీచర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. సమావేశంలో యుఎస్‌పిసి ప్రతినిధులు ఎం.డి. అజీజ్, కె.కనకరాజు, ఎం.కృష్ణ, ఏ.మనీష్‌కుమార్, ర్యాకం మల్లేశం, జి.ప్రవీణ్‌కుమార్, జి.శివాజీ, జె.నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

## హరీష్‌రావుకు మతిభ్రమించింది

**చిన్నకోడూరు, జూలై 21, ప్రభాతవార్త :** మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావుకు అధికారం కోల్పోయినప్పటి నుంచి మతిభ్రమించిందని వర్కర్స్ కాంగ్రెస్ కమిటీ జిల్లా అధ్యక్షులు అంకర్ మధు అన్నారు. చిన్నకోడూరులో ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ దళిత బహుజనుల భూములను గుంజుకోవడానికి మళ్లీ కెసిఆర్ అధికారంలోకి రావాలా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత కాలం కెసిఆర్ కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. కాంగ్రెస్ సర్కారు భూ భారతి ద్వారా కాస్తు చేసుకుంటున్నా నిరుపేద రైతులకు వారి భూమి వారికి తిరిగి పట్టాలవుతుంటే చూసి ఓర్వలేక కాంగ్రెస్ సర్కార్‌పై హరీష్‌రావుఉ నిప్పులు కుక్కుతున్నారని మండిపడ్డారు. ధరణి సబ్ కమిటీ చైర్మన్‌గా ఉన్న హరీష్‌రావు బిఆర్ఎస్ హయాంలో ఎన్ని అక్రమాలను నిర్మూలించారు.. ధరణి ద్వారా అన్యాయానికి గురైన రైతులకు ఎంత మందికి న్యాయం చేశారో తెలుపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా హరీష్‌రావు అస్యతపు ఆరోపణలు, విమర్శలు చేయడం మానుకోవాలని హితువు పలికారు. సమావేశంలో పార్టీ నాయకులు కొండం శ్రీనివాస్‌రెడ్డి, పల్లె రాజు తదితరులు ఉన్నారు.

## ఆకట్టుకున్న బోనాల సంబరాలు



బోనాలు తీసుకెళ్తున్న విద్యార్థులు

**సిద్దిపేట రూరల్, జూలై 21, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని నర్సాపూర్ ఎక్స్ రోడ్డులో ఎస్ఆర్‌డిజి స్కూల్‌లో ఆషాడ మాసంలో భాగంగా 500 మంది విద్యార్థులు బోనాలతో భారీ ఊరేగింపుతో పండుగ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పుచప్పుళ్ల, పోతారాజుల నృత్యా లతో బోనాలను అమ్మవారికి సమర్పించారు. ప్రిన్సిపాల్ పి.సుదర్శన్ మాట్లాడుతూ ఆషాడ మాసంలో అమ్మవారు పుట్టింటికి వచ్చిన సందర్భంగా అమ్మవారికి బోనం సమర్పించడంనజరుగుతుందన్నారు. పట్టణం,గ్రామం అనే తేడా లేకుండా గ్రామ దేవతలకు డప్పుచప్పుళ్లకు, పోతారాజుల నృత్యాలతో బోనాలు సమర్పించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 11 మొబైల్ ఫోన్లు రికవరీ.. బాధితులకు అందజేత

**పెద్దశంకరంపేట, జూలై 21, ప్రభాతవార్త :** పెద్దశంకరంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న 11 మొబైల్ ఫోన్లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి రికవరీచేసి పోగొట్టుకున్న వారికి సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్లో అంద జేసినట్లు ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. ఎవరైన మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ట్టయితే ఐఎంఈఐ నంబర్ ద్వారా పిర్యాదు చేస్తే పోగొట్టుకున్న ఫోన్ తిరిగి పొందవచ్చన్నారు. ప్రజలు ఈ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



ఫోన్లు అప్పగిస్తున్న ఎస్ఐ ప్రవీణ్‌రెడ్డి



మాట్లాడుతున్న బిజెపి నాయకులు

## సన్నాలకు బోనస్ ఎప్పుడు ?

**చిన్నశంకరంపేట, జూలై 21,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వేళ రైతులకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో విఫలమయిందని బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు ఆరోపించారు. సోమవారం చిన్నశంకరంపేట లో మాట్లాడుతూ రైతులు సన్నాలు పండిస్తే బోనస్ డబ్బులు ఇస్తామని చెప్పి నేటికి డబ్బులను వారి ఖాతాలలో జమ చేయలేదని విమర్శించారు. వెంటనే రైతులకు ఇచ్చిన హామిల మేరకు సన్నాలకు బోనస్ డబ్బులను రైతుల ఖాతాలలో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ, తహసీల్దార్ కార్యాలయలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు సురేష్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఆకుల రాజు, ఓబిసి అధ్యక్షులు తాళ్ల శివశంకర్, యువమోర్చా నాయకుడు మధు, బూత్ అధ్యక్షులు కిషోర్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిరాజ్ కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**గజ్వేల్, జూలై 21 (ప్రభాతవార్త):** ప్రజ్ఞాపూర్‌లోని 3వ వార్డుకు చెందిన మర్కంటి సాయిరాజ్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా అతనికి కుటుంబా నికి ప్రజ్ఞాపూర్ హిందూ యువత ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ. 21,500 నగదు, 25 కేజీల బియ్యంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మర్కంటి సాయిరాజ్ చిన్న వయసులోనే అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమన్నారు. అతనిది నిరుపేద కుటుంబం కాగా ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ యువత సభ్యులు వడ్డేపల్లి ప్రసాద్, మహి, టెంట్‌హౌజ్ నర్సింలు, కుమార్, శ్రీరాం రవి, గుండు చంద్ర శేఖర్, మహేష్, మల్లేశం తదితరులు ఉన్నారు.

## 23న కేతకి ఆలయానికి పాదయాత్ర

**మనూర్, జూలై 21, ప్రభాతవార్త:** ఆషాఢ మాసం ముగింపు, శ్రావణ మాసం ఆరంభాన్ని పురస్కరించుకుని జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగంలో కొలువున్న శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకు నేందుకు ఈ నెల 23న పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు శివ భక్తులు పేర్కొ న్నారు. ఆరు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరంలో మండల పరిధిలోని ఒకరేనా(జి) గ్రామం నుంచి మధ్యాహ్నం 2.30 గంటలకు పాదయాత్రగా బయలు దేరి సాయంత్రం 6 గంటలకు బెల్లాపూర్, బాధల్‌గావ్ పరిసర ప్రాంతాల గ్రామల నుంచి భక్తులు శ్రీకేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి చేరుకుని ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని భక్తులు వెంకటరామ్‌రెడ్డి, డాక్టర్ అమృత్, బిరదర్ దత్తులు పేర్కొన్నారు.

## రౌడీషీటర్స్‌కు కౌన్సిలింగ్

**గజ్వేల్, జూలై 21 (ప్రభాతవార్త):** గజ్వేల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు నేరా లకు పాల్పడిన రౌడీషీటర్స్ అందరిని గజ్వేల్ సిఐ రవికుమార్ సోమవారం పోలీస్‌స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐ రవికుమార్ మాట్లాడుతూ గజ్వేల్‌లో శాంతిభద్రతలను కాపాడాలని, ఏదైనా అనుకోని సంఘటన జరిగితే పోలీసులకు తెలియజేయాలన్నారు. ప్రతినిత్యం గజ్వేల్ పట్టణంలో పోలీస్ పహారా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రఘుపతి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో రౌడీషీటర్స్ కు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ



విద్యార్థులతో మాట్లాడుతున్న శంకర్‌బాబు

## విద్యార్థుల ఆత్మహత్యాయత్నంపై విచారణ జరపాలి

### బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు

**హుస్నాబాద్ రూరల్, జూలై 21, ప్రభాతవార్త :** బిసి వసతి గృహంలో ఉండే ఇద్దరు విద్యార్థుల ఆత్మహత్యాయత్నం ఘటనపై వెంటనే విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు డిమాండ్ చేశారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి బిసి హాస్టల్‌ను సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ మరుగుదొడ్లు వాసన వస్తున్నాయని, గదులు పరిశుభ్రంగా లేవన్నారు. గతంలో హుస్నాబాద్ ఇలాంటి ఆత్మహత్యాయత్నాలు జరగ లేదని, వార్డెన్ నిర్లక్ష్యం, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయుని దురుసు ప్రవర్తన వల్లే ఇలా జరిగిందన్నారు. వార్డెన్ రోజూ హాస్టల్‌కు రాక పోవడంతో విద్యార్థులు చెడు అలవాట్లకు అలవాటు పడుతున్నారని ఆరో పించారు. ఈవిషయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించాలని వెంటనే బిసి హాస్టల్‌కు సొంత భవనం కేటాయించి, విద్యార్థులకు రావాల్సిన కాస్మోటిక్ చార్జీలు, వంట మనుషులకు రావాల్సిన జీతాలు ఇప్పించాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వరియోగుల అనంతస్వామి, రాంప్రసాద్, నరేష్, రాజేందర్‌చారి, రాజేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## కస్తూర్బా గాంధీలో స్పాట్ అడ్మిషన్లు

**అక్కన్నపేట, జూలై 21, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ . బాలికల విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహింస్తున్నట్లు నిర్వహిస్తున్నట్లు ఆ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఎం రజిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో 6వ తరగతిలో 15 సీట్లతో పాటు ఇంటర్ మీడియట్ రెండు కోర్సుల్లో అడ్మిషన్‌లు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి గల విద్యార్థులు బుధవారం రోజున నేరుగా విద్యాలయానికి వచ్చి అడ్మిషన్లు పొందాలని పూర్తి వివరాలకు 9704062004కు సంప్రదించాలన్నారు.

### ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో

## అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

**సిద్దిపేట అర్బన్, జూలై 21,ప్రభాతవార్త :** కళాశాల విద్యా కమిషనర్ ఉత్తర్వుల మేరకు సిద్దిపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వా నిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్‌కుమార్ సోమవారం తెలిపారు. ఇంగ్లీష్ -2, మ్యాథమెటిక్స్-1,హిస్టరీ-1, తెలుగు-1, కామర్స్-1, కంప్యూటర్-2 సబ్జెక్టుల కోసం అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అర్హత,ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 23 సాయంత్రం 4 గంట లోగా కళాశాలలో దరఖాస్తులు అందజేయాలన్నారు. పిజిలో కనీసం 55 శాతం మార్కులు, ఎస్సీ, ఎస్టీలకు పిజిలో కనీసం 50 శాతనమార్కులు, బిఈడి చేసినవారికి కూడా తగు ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. సంబంధిత సబ్జెక్టులలో పిహెచ్‌డికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంద న్నారు. పిహెచ్‌డి క్వాలిఫైడ్ అభ్యర్థులు అందుబాటులో లేకుంటే ఎన్ఈటి, ఎస్ఎల్ఈటి క్వాలిఫైడ్ అభ్యర్థులను తీసుకోవడం జరుగుతుందన్నారు. టీచింగ్ అనుభవం ఉన్న అభ్యర్థులకు వెయిటేజీ ఇవ్వడం జరుగుతుందన్నారు.

## సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**కొమురవెల్లి, జూలై 21, ప్రభాతవార్త:** జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రడెడ్డి కృషితో కొమురవెల్లి మండలం పోసాన్‌పల్లి గ్రామానికి చెందిన గౌటె కిష్టయ్యకు ప్రభుత్వం సిఎంఆర్‌ఎఫ్ కింద రూ.12 వేల చెక్కును మంజూరు చేయడంతో సోమవారంం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ చేతుల మీదుగా లబ్దిదారునికి అందజేశారు. చెక్కును వెంటనే ఖాతాలో జమ చేసుకోవాలని సూచించారు. బాధితునికి సిఎంఆర్‌ఎఫ్ చెక్కు మంజూరు చేయించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్‌వి సీనియర్ నాయకులు గౌటె రవి పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

### మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**బెజ్జంకి, జూలై 21, ప్రభాతవార్త :** ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సత్తా చాటాలని అం దుకు ప్రతి కార్యకర్త ఒక ప్రణాళిక బద్దంగా పనిచేయాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ సర్కారు అమలు చేయడంలో పూర్తిగా విఫల మైందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రజల్లో విశ్వాసం కోల్పోయింద న్నారు. ప్రతి కార్యకర్త గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను తెలుసు కొని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజలకు అండగా నిలువాలన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు నిర్మల, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, సంజీవరెడ్డి, అయిలయ్య, సత్యనారాయణరెడ్డి, రాజేశం, రాజా మహేందర్‌రెడ్డి, మల్లేశం, తిరుపతిరెడ్డి, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, శేఖర్‌బాబు, మోహన్, దుర్గ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బాలకిషన్

# అంబరాన్నంటిన బోనాల సంబరాలు

**పటాన్‌చెరు, జూలై21, ప్రభాతవార్త:** పటాన్‌చెరులో ఆషాడమాసం బోనాల సంబరాలు అంబరాన్నంటాయి. పట్టణంలోని ప్రతి అమ్మవారి ఆలయం భక్తులతో కిటికిటలాడింది. పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయం నుండి భారీ ఫలహార బండి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. వందలాది మంది కళా కారులు, పోతురాజులు, శివసత్తుల పూనకాలతో ప్రజలందరూ భక్తి పారవశ్యంలో మునిగిపోయారు. ఎమ్మెల్యే జీఎంఆర్ కొద్దిసేపు నృత్యం చేసి అందరిని ఉత్సాహపరిచారు.

**ఆలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే...**

ఆషాఢ మాస బోనాల పండుగ సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని వివిధ కాలనీలోగల అమ్మ వారి దేవాలయాలను ఎమ్మెల్యే జీఎంఆర్ దర్శించు కున్నారు.

**బోనం సమర్పించిన ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు**

బోనాల పండుగను పురస్కరించుకొని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి యాదమ్మ, వారి కుటుంబ సభ్యులు ఏడుగుల్ల పోచమ్మ దేవాలయం లో బోనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ... అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలి పారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ ఎంపీపీ యాదగిరియాదవ్, గూడెం మధుసూదన్‌రెడ్డి, గుమ్మడిదల మాజీ జడ్పీ టీసీ కుమార్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, సీఐ వినాయక్ రెడ్డి, గూడెం విక్రమ్ రెడ్డి, గూడెం సంతోష్ రెడ్డి, గూడెం సందీప్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, జీఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.



బోనాల పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

## ఆయిల్ పామ్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

**చిన్నశంకరంపేట, జూలై 21, ప్రభాతవార్త:** రైతులు ఆయిల్ పామ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీప్రవీణ్ సూచించారు. సోమవారం మండల పరిధి మిర్జాపల్లి గ్రామంలో రైతు వీరాంజనేయులుకు చెందిన 7 ఏకరాల వ్యవసాయ భూమిలో అయిల్ పామ్ మొక్కలను నాటారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రవిణ్ మాట్లాడుతూ రైతులు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించి, అయిల్‌పామ్‌కు ప్రాధా న్య ఇవ్వాలన్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండి ఉత్పత్తి తక్కువ గా ఉండే పంట లపై దృష్టి పెట్టాలన్నారు. ప్రత్యామ్నాయ పంటలలో అయిల్ పాం సాగు ప్రయోజనకరమైనదని అన్నారు. వర్షాకాలంలో 2025-26 సంవ త్సరానికి గాను ఆయిల్ ఫామ్ తోటల సాగుకు 40 మంది రైతు లు ముందుకు వచ్చారన్నారు. డిడి,డ్రిప్ డిడి పూర్తి చేసుకున్న రైతులకు ప్లాంటేషన్ చేయడం జరుగుతుందన్నారు. ఎస్సీ,ఎస్టీ రైతులకు డ్రిప్ సిస్టం సంబం ధించి 100 శాతం సబ్సిడి, బిసిలకు 90 శాతం సబ్సిడి అందించడం జరుగుతుందన్నారు. ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

**లింకు డాక్యుమెంట్స్ పోయినవి**

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నేను అనగా డి రాజ్ కుమార్ తండ్రి అనంతరావు నివాసం HNo ఎంఐజి 127 హౌసింగ్ బోర్డ్ కాలనీ జహీరాబాద్, జిల్లా సంగారెడ్డి. నా యొక్క ప్లాట్ లింక్ డాక్యుమెంట్ రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెంబర్ 5414/2005, ప్లాట్ నెంబర్ 17 సర్వే నెంబర్ 46 sq.yds 145 సంగమేశ్వర కాలనీ అల్లిపూర్ మున్సిపాలిటీకి చెందిన డాక్యుమెంట్స్ తేదీ 27-5-2025 నాడు నా ఇంటిని మారుస్తున్న సమయంలో డాక్యుమెంట్స్ ఉన్న కవర్ మొత్తం ఎక్కడో పోయినది. ఇట్టి డాక్యుమెంట్స్ కవర్ గురించి ఎక్కడ వెతికిన దొరకలేదు.

కావున ఎవరికైనా నా యొక్క ప్లాట్ లింక్ డాక్యుమెంట్స్ దొరికినచో నాకు గాని, జహీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో గాని ఇవ్వగలరని కోరుచున్నాను.

ఇట్లు

**డి రాజ్ కుమార్ S/O అనంతరావు**

ఎంఐజి 127, హౌసింగ్ బోర్డ్ కాలనీ

జహీరాబాద్, జిల్లా సంగారెడ్డి,

సెల్ నెంబర్. 9912833202, 9704564379

## తండాలో భక్తిశ్రద్ధలతో పూజలు



**నందిగామ, జూలై 21 ప్రభాతవార్త:** నందిగామ మండలంలోని సిడి తండాలో బోనాల సంబరాలు అంబరాన్ని అంటాయి. మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ బోనాల వేడుకలు ఆధ్యంతం భక్తి పారవర్యాన్ని తలపించింది. మహిళలు అందంగా అలంకరించిన బోనాలను ఊరేగింపుగా తీసుకెళ్లి అమ్మొరు తల్లికి నైవేద్యం సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, సుభిష్టంగా జీవించేలా అమ్మవారి ఆశీస్సులు కలకాలం కొనసాగాలని అమ్మవారిని కోరుకున్నారు. ఈ వేడుకల్లో రాజకీయ పార్టీలకతీతంగా మాజీ ప్రజా ప్రతినిధులు, యువ నాయకులు, గ్రామస్తులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి సంబరాలను విజయవంతంచేయండి

### కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి



**కేశంపేట, జూలై21 ప్రభాతవార్త :** కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ఉద్దేశంతో ఇందిరా మహిళా శక్తి సంబరాలను నేడు మంగళవారం షాద్ నగర్ నియోజకవర్గంలోనీ రెడ్ రోస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నారని. ఈ ఇందిర మహిళ శక్తి సంబరాలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గుండె రాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాణి మాట్లాడుతూ. ..మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు షాద్ నగర్ పట్టణంలో ని రెడ్ రోజ్ ఫంక్షన్ లో నిర్వహించే ఇందిర మహిళ శక్తి సంబరాలకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మరియు షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ హాజరు అవుతున్నారన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ మహిళా సంఘాలకు మంజూరైన వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తారని తెలిపారు. కేశంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి మహిళా సంఘాల సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహిళా సంఘాల సభ్యులకు గుండె రాణి పిలుపునిచ్చిచ్చారు.

## రైలు నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, జూలై 21, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు నడుస్తున్న రైలు నుంచి కింద పడి ఓ గుర్తుతెలియని ఒవ్యక్తి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వే స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. చర్లపల్లి-ఘట్‌కేసర్ మధ్య యంనంపేట్ సమీపంలో రైలు ట్రాక్ పక్కన ఆదివారం రాత్రి 9:45 గంటలకు గుర్తుతెలియని వ్యక్తి (35) పడి పోయాడని సికింద్రాబాద్ జీఆర్‌పి పోలీసులకు సమాచారం రావడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. గుర్తుతెలియని రైలులో ప్రయాణిస్తూ డోర్ వద్ద నిలబడి లేదా కూర్చుని నిద్ర మత్తులో కింద పడి ఉండవచ్చని తెలిపారు. తలకు తీవ్రగాయాలై, కాళ్ల చేతులు విరిగి తీవ్రరక్తగాలు కావడంతో 108 అంబులెన్స్‌లో గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి 10:20 గంటలకు మృతిచెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్టుమార్టమ్‌నిమిత్తంమార్చురీకి తరలించామని మృతునికి సంబంధించిన వ్యక్తులు వస్తే పిఎంఈ అనంతరం మృతదేహాన్ని అప్పగిస్తామని పోలీసులుతెలిపారు. మృతుడుమెరున్‌కలర్ చొక్కా, బ్లూకలర్ జీన్ ప్యాంట్, యింట్ యాష్ కలర్ డ్రా ధరించి ఉన్నాడని రెండు వరుసల మొలతాడు అతని చేతికి దారము ఉన్నదని తెలిపారు. మృతుని ఎడమవైపు చాతిపై పుట్టుమచ్చ ఉందని, ఎత్తు 5.8 అడుగులు ఉంటాడని, మృతుని రంగు చామనచాయ, కోలముఖం ఉందని పేర్కొన్నారు. మృతుని వద్ద ఏలాంటి పత్రాలు ఆధారాలు లేకపోవడంతో గుర్తించేందుకు పోలీస్‌స్టేషన్‌లలో లుక్ఆఫ్ నోటీసులు ఇచ్చినట్లు జీఆర్‌పీ పోలీసులు తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని తెలిపారు.

## శాంతి భద్రతల పరిరక్షణకు కృషి

**దౌల్తాబాద్, జూలై 21 ప్రభాతవార్త** :శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తాననిఇందుకు దౌల్తాబాద్ మండల నాయకులు, ప్రజలు సహకరించాలని దౌల్తాబాద్‌మండలనూతనఎస్సై బంగారు రాజుకుమార్ అన్నారు. దౌల్తాబాద్ మండల నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత మీడియా సమావేశంలో ఎస్సై మాట్లాడుతూ.. ప్రజలకు ఎల్లాప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. విధుల పట్ల అంకితభావంతో పనిచేస్తానని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని అన్నారు. ప్రజలు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అన్నారు. కాగా మండలంలో ఇదివరకు ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్నా ఎస్సై రవిగౌడ్‌సీసీఎస్‌వికారాబాద్‌కు బదిలీ అయ్యారు. నూతనంగా దౌల్తాబాద్ మండలంలో పదవి భాధ్యతలు స్వీకరించిన ఎస్సై బంగారు రాజుకుమార్‌కు దౌల్తాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్‌టీసెల్ మండల అధ్యక్షులు మోహన్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల జనరల్ సెక్రెటరీ కోట్ల హన్మంతు శాలువాతో సన్మానం చేశారు.

## అండర్‌పాస్ నిర్మాణం పూర్తి చేయాలని వినతి

**ఘట్‌కేసర్, జూలై21, ప్రభాతవార్త:**

జాతీయరహదారిపై ఎన్‌టిపిసి చౌరస్తాలో అండర్‌పాస్ నిర్మాణ పనులు చేపట్టిత్వరితగతినపూర్తిచేయాలనిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు-ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి సోమవారం జాతీయ రహదారుల ప్రాజెక్టు ప్రాంతీయ సంచాలకులన ఎకలిసి వినతిపత్రం అందజేశారు. జాతీయరహదారి (163)పై నిత్యం వాహనాల రద్దీ అధికంగా ఉంటుందని, విద్యా సంస్థలకు వెళ్లే విద్యార్థులు, యాదాద్రి దైవదర్శనం కోసం వెళ్లే భక్తుల వాహనాలతో రోజురోజుకు ట్రాఫిక్ పెరిగిపోతుందని తెలిపారు. అన్నోజీగూడలోని ఎన్‌టిపిసి చౌరస్తా వద్ద తరచుగా ప్రమాదాలు జరిగి పాదచారులు, ద్విచక్రవాహన దారులు ప్రాణాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. ఇక్కడ అండర్‌పాస్ నిర్మాణం కోసంజారీచేసిన టెండర్‌ప్రక్రియ ఆలస్యం అవుతుందని వెంటనే పరిశీలించి అండర్‌పాస్ నిర్మాణ పనులు ప్రారంభించాలని సుదర్శన్‌రెడ్డి ఎన్‌హెచ్ఏఐ ఆర్‌డికి విజ్ఞప్తి చేశారు.

### బాలయ్యమృతిపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై21** :ఫరూఖ్‌నగర్‌మండలంలోని మొగిలిగిద్ద గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త ర్యాకల బాలయ్యమృతిపట్లఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాలయ్య మృతదేహానికిఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డితో పాటు స్థానిక నాయకులు గుట్టరాజు, అన్వారిరాజు, గ్రామకమిటీ అధ్యక్షుడు బాల్‌రాజ్, రాము, కిరణ్, శరత్, గిద్దకట్ట శ్రీను, సట్లపల్లి శ్రీను, రాజు, జహంగీర్‌లు సంతాపం వ్యక్తం చేశారు.

## కంకల్‌లో వేభవంగా పోచమ్మ బోనాలు

**పూడూరు, జూలై21, ప్రభాతవార్త :** పూడూరు మండలం కంకల్, పుడుగుర్తి గ్రామాల్లో సోమవారం పోచమ్మ బోనాలు వేభవంగా జరిగాయి. భక్తులు అమ్మవారికి మొక్కులుతీర్చుకునేందకు ఉదయంనుండి భారులు తీరారు. అమ్మవారికిఇష్టమైనపిండిపదార్థాలతోతయారు చేసిన వంటకాలను, బోనంలోఉంచి బ్యాండు మేళాలు, డప్పు చప్పుళ్లు, ఒగ్గు కళాకారుల ఆట, పాటల మధ్య అగుగడుగునా దండకాలు వేస్తూ బోనాలను ఎత్తుకొని వెళ్లిభక్తులు నైవేద్యాలను సమర్పించారు. ఈ సందర్భంగా పోతురాజుల విన్యాసాలు, శివసత్తులపూనకాలుభక్తులనుఆలరింపజేశాయి. మాజీ ఎంపీపీ మల్లేషం, జిల్లాబిజేపిఅధికార ప్రతినిధి రవిందర్, మండలకాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు వీరేషం, సురేష్, పీఎసిఎస్ వెంకటయ్య, మాజీ డైరెక్టర్ వెంకట్‌రెడ్డి, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా కంపోస్టు యార్డులు



**నవాబుపేట జూలై 21,ప్రభాతవార్త** : తడి పొడి చెత్తను వేరు వేరుగా చేసి వ్యర్థాలను కంపొస్టు ఎరువుగా మార్చాలనే సంకల్పంతో మండలంలోని 32 గ్రామపంచాయతీల్లో దాదాపు ఒకో యార్డుకు 1.5, 2 లక్షల వరకు రూపాయల వ్యయంతో కంపొస్టు యార్డులను ప్రభుత్వం నిర్మాణం చేసింది. వాటిలో ఆయా రకాల వ్యర్థాలను వేరు వేరుగా ఏర్పాటే చేసేవిధంగా గదులను నిర్మాణం చేశారు. అదేవిధంగాకంపోస్టుచేయడానికితగిననిర్మాణాన్ని కూడా నిర్మించారు. సేకరించిన వ్యర్థాలను కంపొస్టుగా మార్చి దానిని వాడుకునే విధంగా ఈ విధానాన్ని అధికారులు అమలు చేయాలని భావించారు. అయితే అధికారులు, ప్రభుత్వం భావించినట్లుగా కంపొస్టుతయారీ చేయడంలోగ్రామ పంచాయతీలు విఫలమైయ్యాయని పరిశీలకులు భావిస్తున్నారు. అదేవిధంగా గ్రామాల్లో చెత్తను సేకరించేందుకు గ్రామ పంచాయలతీలకు ప్రత్యేకంగా ట్రాక్టర్లను కూడా కోనుగోలు చేసి అందులో తడి పొడి చెత్తను సేకరించేవిధంగా రెండు అరలను ఏర్పాటు చేశారు. ఈ విషయంలో కూడా గ్రామ పంచాయతీలు విఫలమైయ్యారని తడిపొడిచెత్తను వేరు చేయడం లేదని గ్రామస్తులకు ఈ విషయంపైఅవగాహన లేకతడిపొడిచెత్తనుకలిపి గ్రామపంచాయతీ చెత్త సేకరించే వాహనంలో వేయడం దానిని నిర్ధేశించిన స్థలంలో పారిశుద్యకార్మికులు పారబోయడం ప్రస్తుతం గ్రామాల్లో కోనసాగు తున్నది. పారబోసిన చెత్తను కాల్చివేయడం చేస్తున్నారు. వేసవిలో వ్యర్థాలు కాలిపోయినా మిగతా కాలంలో అది అలాగేఉండికుల్లిపోయి ఆప్రాంతమంతా దుర్వాసన వెదజల్లుతోందని పరిసరాలకు వెళ్ళాలంటే ఇబ్బందిగా మారిందని పలువురు చెబుతున్నారు. చెత్తను సేకరించే వరకు భాగానే ఉన్నదని దానిని పారబోడయటంలో, తడిపొడి చెత్తను వేరు చేయడంలో నిర్లక్ష్యధోరణి అవలంభిస్తున్నారని దీంతో ప్రభుత్వం ఆశించిన ఫలితాలు నెరవేరడం లేదని పరిశీలకులు అంటున్నారు. లక్షలాది రూపాయలతోనిర్మాణం చేసిన కంపొస్టు యార్డులు నిరుపయోగంగా మారాయని సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని తడి పొడి చెత్తను వేరు చేసేవిధంగా ప్రజల్లో అవగాహన కల్పించాలని కోరుతున్నారు. తడి పొడి చెత్తను ఇళ్ళ వద్దనే వేరు వేరుగా ఏర్పాటు చేసేవిధంగాచూడాలనిదానిని వేరు వేరుగా చెత్తవాహనంలో తరలించి కంసొస్టు యార్డులో కంపొస్టు కోసం ఏర్పాటు చేసిన వాటిలో వేయాలని వారు సూచిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రకృతి వనాల నిర్వహణ కూడా అధ్వానంగా ఉన్నదని పరిశుభ్రంగా ఉంచడం, మొక్కలకు నీటిని అంధించడం లాంటి చర్యలు చేపట్టడం లేదని దీంతోఅవిఅంద విహీనంగా తయారైయ్యాయని మొక్కలు ఎండుముఖం పదుతున్నాయని ఆయా గ్రామాల వారు తెలిపారు. కొన్ని గ్రామాల్లో మొక్కుబడిగా ప్రకృతి వనాలను ఏర్పాటు చేశారని చిట్టిగిద్దలో అనవాళ్ళు కూడాలేవని బైతాబ్‌ఖాన్‌గూడలో ఎకరాల కొద్ది ప్రభుత్వ భూమి ఉన్నప్పటికి మొక్కుబడిగా ప్రకృతి వనాన్ని తక్కువ విస్తీర్ణంలో ఏర్పాటు చేశారని గ్రామస్తులు తెలిపారు. చిన్నారుల ఆడుకోవడానికి పెద్దవారు వ్యాయామం చేడానికి సంబంధించిన ఏర్పాట్లను కూడా చేసి నిరుపయోగంగానే ఉన్యాయని ఆయా గ్రామాల వారు చెప్పారు. అదేవిధంగా నర్సరీల నిర్వహణ కూడా అంతంత మాత్రమేనని మొక్కలు ఎండిపోతున్న పట్టించుకోరని పెంచిన మొక్కలను నాటి సద్వినియోగం చేయడంలో కూడా నిర్లక్ష్యవైఖరి కనిపిస్తున్నదని ఆయా గ్రామాల వారు చెబుతున్నారు. కంపొస్టు యార్డులను, ప్రకృతి వనాలను సక్రమంగా నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ప్రకృతి వనాలు లేని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని వాటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.




## నిరంతర విద్యుత్తు సరఫరాకు పునరుద్ధణ



**నందిగామజూలై21ప్రభాతవార్త:**నందిగామమండలంలోని నర్సప్పగూడ గ్రామానికి నిరంతర విద్యుత్తు సరఫరాకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో ఆగ్రామమాజీ సర్పంచ్‌కావలికృష్ణఆధ్వర్యంలో సోమవారం విద్యుత్ వెలుగులకు శ్రీకారం చుట్టారు. ఎన్నో ఏళ్లగా విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామస్తులకు ఎమ్మెల్యే ఆషాడ మాసంలో బోనాల పండుగ నజరానగా ఇచ్చినట్లు భావించాలని మాజీ సర్పంచ్ కృష్ణ పేర్కొన్నారు. రైతులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## తృటిలో తప్పిన ప్రమాదం



**కోట్‌పల్లి, జూలై 21, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన లవకుమార్ ఇంటిలో సోమవారం నాడు వంట చేసుకునే సమయంలో హఠత్తుగా గ్యాస్ సిలిండర్ లికు కావడంతో ఒక్కసారిగా మంటలు రావడంతో గృహిణి కుటుంబ సభ్యులు, చుట్టు పక్కల వారు భయాందోళనకు గురి అయ్యారు. ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్‌కు మంటలు రావడంతో వెంటనే ఇంటి యాజమాని అప్రమత్తం అయిగ్యాస్ సిలిండర్‌ను బయటకు తీసుకొని వదిలేశారు. చుట్టూ మంటలు అంటుకునేకుడావస్తువులు లేకపోవడంతోఏలాంటిఅవంచానీయ సంఘటన జరగలేదు. గ్యాస్ సిలిండర్‌లో గ్యాస్ ఉన్నంత వరకు మంటలు వచ్చాయి. అనంతరం గ్యాస్ సిలిండర్‌కు ఉన్నా రెగ్యులేటర్ కుడా రాకపోవడంతో బహిరంగ ప్రదేశంలో విసిరేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ఏవరికి కుడా ఏలాంటి ప్రమాదం జరగకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టూ పక్కల వారు అందరు ఉపిరి పిల్చుకున్నారు.

### డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**నర్సాపూర్ జూలై 21, ప్రభాతవార్త:**పెద్ద చింతకుంటలో గల నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్. డి. అదెప్ప తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ 1, కామర్స్ 2, ఆంగ్లము 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో ఓసి బీసీలకు 55, ఎస్సీ ఎస్టీలకు, 50 మార్కులు కలిగి ఉండాలన్నారు. పెట్, నెట, పిహెచ్‌డితోపాటుబోధన అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యతఉంటుందన్నారు. తమధరఖాస్తులనుఈనెల 22, 23 తేదీలలో సాయంత్రం4గంటల30 నిమిసాలలోపుకళాశాలలో అందించాలన్నారు. అయితే 24 వ తేదీ న తయ ఒరిజనల్ సర్టిఫికెట్‌లతో డెమో కు హాజరు కావాలని కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ డాక్టర్. డి. అదెప్ప తెలిపారు.

ఆసుపత్రి ప్రారంభోత్సవం సరే...

## అభివృద్ధికి నిధులెన్ని తెస్తున్నారు : మాజీ ఎమ్మెల్యే



**సిర్గాపూర్, జూలై21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వహయాంలో మంజూరుచేసి నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభోత్స వానికిహాజరవుతున్నవైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్‌రాజ నర్సింహ నియోజకవర్గ, సిర్గాపూర్ మండల అభివృద్ధికి ఎన్ని నిధులు తెస్తు న్నారో ప్రకటించాలని మాజీఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి ప్రశ్నించారు. సోమవారం నారాయణఖేడ్‌లోని బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులతో కలిసి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపి పి ఉపాధ్యక్షుడు మాధవరావుపాటిల్, మార్కెట్‌కమిటీమాజీవైస్‌చైర్మన్ విజయ్‌బుజ్జి, పార్టీ మండల అధ్యక్షుడు విఠల్ రావుపాటిల్, పట్టణ అధ్యక్షుడు నగేష్‌సేట్, కురుమసంఘంతాలుకాఅధ్యక్షుడు ప్రభాకర్ కురుమ, ఉపాధ్యక్షుడుమల్గొండ, మాజీ ఎంపిటిసి సభ్యులు ముజామిల్, మాజీసర్పంచ్ విజయ్, నాయకులుయాదవరావుపాటిల్, లక్ష్మణ్‌నాయక్, సంతోష్‌కురుమ, చింటూ నరేష్, ప్రశాంత్ సాగర్, నర్సాగౌడ్, రమేష్, విఠల్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని బీరప్ప దేవుడికి పూజలు

**సిర్గాపూర్, జూలై 21, ప్రభాతవార్త:** సకాలంలో పంటల సాగుకు అనుగుణంగావర్షాలుకురిపించాలని వేడుకుంటూ మండలపరిధిల ోనివంగ్దాల్‌గ్రామంలోసోమవారంబీరప్ప స్వామి వారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసేలా చేసి ప్రజలు సుభిక్షంగా ఉండేలా దీవించాలని బీరప్పదేవుడిని వేడుకున్నారు. భక్తులకు అన్నదాన వితరణ చేశారు. కార్యక్రమంలో కురుమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ప్రభాకర్ కురుమ, కురుమ యువత నియోజకవర్గ ఉపాధ్యక్షులు సిందోల్ దశరథ్, సంఘం మండల అధ్యక్షులు సంతోష్ కురుమలు పాల్గొన్నారు.

## సబ్‌స్టేషన్‌లో పేలిన శబ్దం.. ఆగిన విద్యుత్

**రామచంద్రాపురం, జులై21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మ్యాక్ సొసైటీ కాలనీలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో ఆదివారం అర్ధరాత్రి పెద్దఎత్తున పేలిన శబ్దం రావడంతో విద్యుత్ సరఫరా అగిపోయింది. సబ్ స్టేషన్‌లో పేలిన శబ్దంతో అటుగా ఉన్న ఓ ఇంట్లో ఇనుపసామాగ్రి వచ్చి పడింది. ఇంట్లోఏదో శబ్దం రావడతో ఆ ఇంటివాసులు ఉలిక్కిపడి బయటకు వచ్చి చూడగా ఏదో ఇనుపసామాగ్రిపడిఉండటాన్ని గమనించారు. విషయాన్ని ఎంఐఇ విద్యుత్‌శాఖ లైన్‌మెన్‌దృష్టికి ఫోన్‌లో తీసుకుపోయారు. ఉదయం విద్యుత్ అధికారులు ఇంటికి చేరుకుని పడిన ఇనుప సమాగ్రిని పరిశీలించారు. సంఘటనలుపునరావృతంకాకుండాచర్యలు తీసుకోవాలనికాలనీఅధ్యక్షులుసలీం, ఉపాధ్యక్షులుఅరవింద్, సంయుక్త కార్యదర్శి ప్రభాకర్, డైరెక్టర్ పాపయ్యలు విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

# పెన్షన్ దారుల సదస్సును విజయవంతం చేయండి

### మండల అధ్యక్షుడు చిర్ర శీను మాదిగ
### మంద కృష్ణ మాదిగ సభకు భారీగా తరలిన నేతలు



సభకు తరలివెళ్తున్న ఎంఆర్‌పిఎస్ నేతలు

**కేశంపేట జూలై21ప్రభాతవార్త :**

కల్వకుర్తి నియోజకవర్గం అమనగల్ లో సోమవారం నిర్వహించిన వికలాంగుల, చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సుకు కేశంపేట మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు, వికలాంగులు వితంతువులు ఎమ్మార్పీఎస్ కేశంపేట మండల అధ్యక్షుడు చిర్ర శీను ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భంగా చిర్ర శీను మాదిగ మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని, వికలాంగుల చేయూత పెన్షన్ పై ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చాలని అన్నారు.

అధికారంలోకి వచ్చినరోజు నుండి వికలాంగులకు రూ 6000 అలాగే మిగిఠా వృద్దులు, వితంతువులు, ఒంటరిమహిళలు, నేత, గీత, బీడీ, కార్మికుల 4000 పెన్షన్ పెంచుతామని, కండరాల క్షీణత, తీవ్రస్థాయి వైకల్యం ఉన్న వారికి నెలకు 15 వేల రూపాయలు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి, నేటికి దానిని నిలబెట్టుకోలేదని అన్నారు. పెన్షన్ దారుల పొట్టగొడుతూ ప్రభుత్వం దగా చేస్తుంటే, ప్రతిపక్ష పార్టీలు, రాజకీయ పార్టీలు మోనం వహించడం దారుణమని అన్నరు. పెన్షన్ దారుల బాధలు, ప్రభుత్వానికి కనబడడం లేదు, కనీసం ప్రతిపక్ష పార్టీలకు కూడా కనబడవా అని ప్రశ్నించారు. వికలాంగుల ఆసరాపెన్షన్ దారుల బాధల్ని పట్టించుకోని ప్రభుత్వానికి మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ప్రభుత్వానికి గుణపాఠం చెప్తమని అన్నారు, ఆగస్టు 13 లోపు పెన్షన్ పెంచకపోతే హైదరాబాదులో వికలాంగులు, ఆసరా పెన్షన్ దారులతో పెద్ద మొత్తంలోధర్నానిర్వహిస్తామనిఆయనప్రభుత్వాన్ని హెచ్చరించారు. పెన్షన్ దారుల పెన్షన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఈ సోమవారం అమన్ గల్ కల్వకుర్తి రోడ్డు శ్రీలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు చేయూత పెన్షన్ దారుల ఆవేదన జిల్లా సన్నాహక సదస్సులు నిర్వహించామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోవికలాంగుల సంఘం మండల అధ్యక్షుడు కర్రె మైసయ్య, జిల్లా అధ్యక్షురాలు యాదమ్మ, ఎమ్మార్పీఎస్ నాయకులు అల్వాల యాదయ్య, రమేష్, మల్లేష్, కె.మహేందర్, భారీ సంఖ్యలో ఆమనగల్ కు తరలివెళ్లారు.

## చక చక సాగుతున్న బిటి రోడ్డు పనులు



**నందిగామ జూలై 21 ప్రభాతవార్త :** నందిగామకు ఎన్నో ఏళ్ల నాటి కళ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుణ్యమా అని నెరవేరింది. 44వ బైపాస్ జాతీయ రహదారిపై నుండి నందిగామ గ్రామానికి రావాలంటేనే వాహనదారులు వెనుకంజ వేసేవారు. అస్తవస్తమైన రహదారికి మోక్షం కల్పించిన వీర్లపల్లి శంకర్ కు చుట్టూరా గ్రామాల ప్రజలు ధన్యవాదాలు తెలుపుతున్నారు..

## త్రాగునీటి కోసం బోరు వేయించిన ఎమ్మెల్యే

**దోమ, జూలై 21 ప్రభాతవార్త** : మండల పరిదిలోని దాదాపూర్ తాండాలో గత కొన్ని రోజులుగా తీగునీటి సమస్య కోసం తాండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై గతంలో ఎన్నో సార్లుఅధికారులకు ప్రజాప్రతినిధులకు తాండా ప్రజలు పిర్యాదు చేశారు. తాండాలో తాగునీటి సమస్య పరిష్కారంకాకపోవడంతో తాండా ప్రజలు స్తానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పర్గి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళారు. దింతో స్పందించిన ఎమ్మెల్యే రాంమోహన్‌రెడ్డి తాండాలో తన స్వంత నిదులతోబోరు వేయిస్తానని హామి ఇవ్వగా సోమవారం నాడు దాదాపూర్ తాండాలోని గుడి దగ్గర బోరు వేశారు. దాదాపూర్ గ్రామ కాంగ్రెస్‌పార్టీ శేఖర్, సినియర్‌నాయకులు చందర్, వెంకటయ్య, మాజీ సర్పంచ్ కృష్ణ, రమేశ్, శ్రీనివాస్, మోహన్, పాల్గొన్నారు.

## సేవా సంకల్ప్ 14వ వార్షికోత్సవ ఇన్స్టాలేషన్

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై 21:** లయన్స్‌క్లబ్ ఆఫ్ షాద్‌నగర్ సేవా సంకల్ప్ 14వ వార్షికోత్స వ ఇన్స్టలేషన్ కార్యక్రమాన్ని పట్టణంలోని కేకేఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడిగా లయన్ రవి కుమార్, డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ లయన్ రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు చేపట్టారు. క్లబ్ సెక్రెటరీగా లయన్ విజేందర్ రెడ్డి, ట్రెజరర్‌గా శ్రీరామ్ గౌడ్, వైస్ ప్రసిడెంట్‌గా లింగారెడ్డిలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ నూతన కార్యవర్గం సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కాబినెట్ సభ్యులు శరత్ చంద్రబాబు, ఎంపీఎస్ రంగయ్య, రీజియన్ చైర్మన్ మనోహర్ రెడ్డి, రాజు, ప్రోగ్రాం చైర్మన్ అమరేందర్ రెడ్డి, కో చైర్మన్ డాక్టర్ శివానంద్, మదన్ మోహన్ రెడ్డి, శివనాగయ్య, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడే యాచారం మండలంలో ఎమ్మెల్యే పర్యటన

**యాచారం, జూలై 21 ప్రభాతవార్త** : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి పలు అభివృద్ధి పనులపై పర్యటించనున్నట్లు ఎంపీడీవో రాధా రాణి తెలిపారు. ఆదివారం ప్రకటన తెలుపుతూ..మండల పరిధిలోని గున్ గల్, తులెకుర్దు, చౌదర్పల్లి, మొండిగారెల్లి గ్రామాలలో శంకుస్థాపనల, ప్రారంభోత్స వాల అభివృద్ధి కార్యక్రమాలకు, మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ చేయనట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ శాఖల అధికారులు మాజీ ప్రజాప్రతినిధులు హాజరవ్వాలని కోరారు.

## మాల్ గ్రామానికి నైట్ బస్

**యాచారం, జూలై 21 ప్రభాతవార్త** : శ్రీశైల దర్శనానికి మాల్ గ్రామస్థుల విహారయాత్ర మాల్ నుండి ఉదయం నైట్ ఆల్ బస్సులను అడగానే కేటాయించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బొట్టు శీను తెలిపారు. గ్రామస్తుల కోరిక మేరకు గ్రామం నుండి ఉదయాన్నే హైదరాబాద్ వెళ్లే వారికోసం నైట్ ఆల్ బస్సు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేని కోరగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు డిఎం నరసప్ప హామీ ఇచ్చినట్లు తెలిపారు. మాల్ గ్రామపంచాయతీ నుండి ఆర్టీసీ సౌజన్యంతో శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీశైలం మల్లికార్జున స్వామిదర్శనం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గ్రామస్తులు తీసుకెళ్లనునట్లు తెలిపారు. బస్సు సౌకర్యాలు కల్పించినందుకు డిపో మేనేజర్ కృతజ్ఞతలు తెలిపారు.

## గుర్తుతెలియనివ్యక్తిశవంలభ్యం

**నందిగామ, జూలై 21 ప్రభాతవార్త:**

నందిగామ మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి హెచ్ బి ఎల్ రైల్వే స్టేషన్ సమీపంలో సుమారు 30 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి ట్రాక్పై శవమై పడి ఉన్నట్లు రైల్వే పోలీసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మృతుడి ఎడమ చేతి పైన ఆంటోనియా అని పచ్చబొట్టు రాసి ఉంది. కుడి చేతికి బ్లాక్ కలర్ లబ్బర్ బ్యాండేజ్ కలిగి ఉన్నాడు. ఉంగరాల జుట్టు కలిగి ఉండి బూడిద కలర్ ప్యాంట్, బ్లాక్ కలర్ డ్రాయర్ ధరించినాడు. రైల్లో నుండి పడి చనిపోయినట్లు, బిహార్ లేదా ఒరిస్సా రాష్ట్రానికి చెందిన వాడిగా భావిస్తున్నారు. తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ మాస్టర్ ఉబేదు ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని షాద్నగర్ పోస్టుమార్టం నిమిత్తం తీసుకెళ్లి భద్రపరిచినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

### రవీందర్‌రెడ్డిని పరామర్శించినమాజీ జడ్పీటిసి వెంకట్‌రాంరెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, జూలై21** : షాద్‌నగర్ కాంగ్రెస్ నాయకుడు చిల్కమర్రి రవీందర్ రెడ్డిని ఫరూఖ్‌నగర్ మాజీ జడ్పీటీసీ పి.వెంకట్‌రాంరెడ్డి, సీనియర్ జర్నలిస్టు కేపీ, కాంగ్రెస్ యువ నాయకుడు జాంగారి రవి పరామర్శించారు. చిల్కమర్రి గ్రామంలో ఇటీవల జరిగిన బోనాల సందర్భంగా రవీందర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. బ్లేడుతో గొంతు కోసిన నేపథ్యంలో తీవ్రంగా గాయపడ్డ రవీందర్ రెడ్డి హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స తీసుకున్నారు. గాయాల నుండి కోలుకొని సోమవారం ఆసుపత్రి నుండి ఇంటికి వచ్చిన నేపథ్యంలోరవీందర్ రెడ్డిని కలుసుకొని పలువురు పరామర్శించారు. సమాజంలో ఇలాంటి దాడులు క్షమార్హం కాదని వారు పేర్కొన్నారు

## తెలంగాణ సాంస్కృతికి ప్రతీక బోనాలు



**షాబాద్, జులై 20, ప్రభాతవార్త** : తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల పండుగ అని పలువు నేతలు అన్నారు. షాబాద్ మండల కేంద్రంతోపాటు నాగర్ కుంట గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలను అలంకరించుకొని శివశతుల పూనకాలు పోతురాజుల విన్యాసాల మధ్య గ్రామ పురవీధుల గుండా భారీ ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వద్దకు చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మావారి ఆశీస్సులు అందరిపై ఉండి అందరు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు.

## .ఘనంగా ఆషాఢ మాస బోనాల పండుగ

### అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సునీతా రెడ్డి



**నర్సాపూర్ జూలై 21, ప్రభాతవార్త:**ఆషాడ మాసోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలో సోమవారం అంగరంగ వైభవంగా ఆషాఢ మాస బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పట్టణంలో గల శ్రీనల్ల పోచమ్మ శ్రీ శీతలమాత అమ్మ వాళ్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యే సునీతా రెడ్డి బోనాల పండుగకు హాజరై అమ్మవార్లను దర్శించు కొన్ని ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా నర్సాపూర్ పట్టణంలో గల శ్రీ నల్ల పోచమ్మ శ్రీ శీతల మాత శ్రీ భూ లక్ష్మమ్మ శ్రీ దుర్గా మాత అమ్మవార్లకు పట్టణ మహిళలందరూ బోనాలను సమర్పించి ఒడి బియ్యం నింపడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు అమ్మ వాళ్లకు మొక్కిన మొక్కలను తీర్చుకున్నారు. అంతేగాక యాదవ సంఘం ఆధ్వర్యంలో గొర్రె పొట్టేళ్ల పలహారం బండ్లను ఊరేగించారు. ఈ ఫలహారం బండ్ల ఊరేగింపు ప్రత్యేకాకర్షణగా నిలిచాయి. ఈ బోనాల ఉత్సవంలో బిజెపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతేగాక ఫలహారం మండలం ముందు యువకులు డిజె సౌండ్ లతో డ్యాన్సులు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా రెడ్డి. తో పాటు మున్సిపల్ తాజా మాజీ చైర్మన్ అశోక్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీముద్దీన్, సీనియర్ నాయకులు సత్యం గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళి యాదవ్, బిజెపి ఓబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ రమణ రావు, మాజీ కౌన్సిలర్లు బుచ్చేష్ యాదవ్, రాజేందర్ సురేష్, లతా రమేష్ యాదవ్, యాదగిరి, బోర్వెల్ రాంరెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు దిగంబర రావు తదితరులు పాల్గొన్నారు.